పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా



### నూతన పరిశ్రమల స్థాపనకు జిల్లా కలెక్టర్

# అధికారులకు దిశా నిర్దేశం

**జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాల కల్పన**

**నూతన పరిశ్రమలు నెలకొల్పే పారిశ్రామిక వేత్తలకు పూర్తి సహకారం**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 30 :**పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా పూర్తి సహకారం అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశిం చారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు జిల్లాలో నెలకొ ల్పేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే నడుస్తున్న పారిశ్రామిక కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని, అక్కడ నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంగవరం పోర్టు నుండి నేషనల్ హైవే రోడ్డు కనెక్టివిటీ, ఏపీఐఐసీ ఇండస్ట్రీస్ నందు 30 వ్యక్తిగత యూనిట్లకు వాటర్ టాక్స్ , ఏపీఐఐసీ ఐలా, ఆటోనగర్ మరియు మధురవాడ ఐటి పార్క్ వద్ద బస్టాప్ ల ఏర్పాటు, ఏపీఐఐసీ ఐలా, ఆటోనగర్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రైవేటు వ్యక్తుల భారీ వాహనాల పార్కింగ్, పీఎం విశ్వకర్మ యోజన పథకం, సింగిల్ విండో క్లియరెన్స్ తదితర అంశాలపై చర్చించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.
ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం., వి. ఆదిశేషు, వివిధ పరిశ్రమల నిర్వాహ కులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం

- రేషన్ షాపుల్లో జూన్ 1 తేదీన సరుకుల పంపిణీ..సమయం ఇదే..!
- 65 సంవత్సరాల దాటిన వారికి ఇంటి వద్దకే రేషన్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 30 :**ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీని వచ్చే నెల(జూన్) 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారా చేయనుంది. ఈ రేషన్ సరుకుల పంపిణీకి సర్వం సిద్ధం అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.గతంలో ఎండీయూ వాహనం ఎప్పు డు వస్తుందో వెళుతుందో తెలియని దుస్థితి ఉందని తెలిపారు. ఈ క్రమంలో రేషన్ కార్డుదా రులు వాహనం కోసం రోడ్ల మీద తిరగాల్సిన పరిస్థితి ఉందని ఇపుడు కార్డుదారులకు ఆ కష్టాలు ఉండవని చెప్పారు. నెలలో ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణంలో సరుకులు తీసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.65 సంవ త్సరాలు దాటిన ఒంటరి వృద్ధులు, వికలాంగు లు, భార్యభర్తలు ఇద్దరు వృద్ధులైన వారి జాబి తాలు రేషన్ షాపుల వారిగా సిద్ధం చేశామని వారికి 1 నుంచి 5వ తేదీలోగా డీలర్ ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇస్తారని చెప్పారు. ఇల్లు మారి వేరే ప్రాంతాలకు వెళ్లిన వారికి కూడా పోర్ట బిలిటీ విధానం ద్వారా సమీప రేషన్ దుకాణం లో రేషన్ పొందవచ్చని తెలిపారు.రేషన్ దుకా ణాల్లో అవినీతి జరగకుండా ప్రభుత్వం సరికొత్త యాప్ రూపొందించినట్లు వెల్లడించారు.ఈయా ప్ లో డీలర్ వివరాలు ఫోటోలతో సహావస్తాయ న్నారు. సరుకు ఎంత వచ్చింది.కార్డు దారులకు ఎంత పంపిణీ చేశారనే వివరాలు, రేషన్ దుకా ణం వద్ద జనం ఎక్కువ మంది ఉన్నా వెంటనే ఈ యాప్ ద్వారా తెలుస్తుందన్నారు.

# డాక్టర్ అచ్యుతరావును అభినందించిన ఆరోగ్యశాఖ మంత్రి








**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అచ్యుతరావును రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ అభినందించారు. ఈనెల 28వ తేదీన ఆరు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అకాల ప్రసవం కారణంగా మార్గమధ్యంలో ప్రసవం జరిపించి తల్లి బిడ్డను సురక్షితంగా రక్షించిన డాక్టర్ అచ్యుతరావు సేవలను కొనియాడుతూ పలు పత్రికలలో వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరోగ్య శాఖ మంత్రి తన ఎక్స్ ఖాతాలో ఉద్యోగ ధర్మాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్న డాక్టర్ అచ్యుతారావుకు అభినందనలు. కొన్ని ప్రతికూల పరిస్థితులలో కూడా అంకితభావంతో సేవలందిస్తూ పవిత్రమైన వైద్య వృత్తికి వన్నె తెస్తున్న వైద్య సిబ్బందికి వందనాలు అని తెలియజేశారు. అలాగే కాకినాడ జిల్లా మెలియాపుట్టి మండలం చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బాణాపురం సిహెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న ఝాన్సీ ని కూడ ఆరోగ్య శాఖ మంత్రి అభినందించారు.

# 1,199 క్వింటాళ్ల వరి విత్తనాలకు ఇండెంట్

**మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్కు 1,199 క్వింటాళ్ల వరి విత్తనాలకు ఇండెంట్ పెట్టామని మండల వ్యవసాయ శాఖ అధికారి టీ. మధుసూధనరావు శుక్రవారం తెలిపారు.ప్రస్తుతం 300 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయని చెప్పారు. ఇప్పటికే రైతు సేవా కేంద్రాల ద్వారా వాటిని అర్హులైన రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. మిగిలిన విత్తనాలు కూడా ఈ వారంలో వస్తాయన్నారు. మండలంలో 7,500 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని వెల్లడించారు. అలాగే మండలంలో అన్నదాత సుఖీభవ ఆన్లైన్ అప్డేట్ శుక్రవారంతో పూర్తి చేయడం జరిగిందని,మండలంలో 18,822 మందికి గాను 15,558 ని అన్నదాత సుఖీభవ కు అప్రూవల్ చేయటం జరిగిందని తెలిపారు.

# రాష్ట్రపతి పర్యటనకు దిశానిర్దేశం జిల్లా కలెక్టర్

- కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం
- రాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- గిరిజన విశ్వవిద్యాలయం వీసీతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మే 30 :**విశాఖపట్టణంలో జూన్ 10వ తేదీన జరగను న్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం స్నాతకో త్సవంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీము ర్ము విచ్చేస్తున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం ఉదయం వీసీ టి.వి. కట్టిమణితో కలిసి వివిధ అంశాలపై సమీక్షించిన ఆయన అధికారులకు కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దే శం చేశారు. జూన్ 10వ తేదీ ఉదయం 11.30 గంటలకు విశాఖపట్టణం అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకుంటారని, అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ హాలుకు విచ్చేస్తారని పేర్కొన్నారు. అక్కడ జరిగే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాల యం మొదటి స్నాతకోత్సవంలో పాల్గొంటారని చెప్పారు. 12.00 నుంచి 01.00 గంటల వరకు జరిగే కార్యక్రమ అనంతరం ఆమె రోడ్డు మార్గం ద్వారా విమానాశ్రయానికి చేరుకొని తిరుగు పయనమవుతారని వివరించారు.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు మార్గం ద్వారా రానున్న నేపథ్యంలో సుందరీకరణ పనులు, మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. జ్ఞానాపురం రేల్వే అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని, ఒకవేళ వర్షం పడినట్లయితే మోటార్ల ద్వారా నీటిని తొలగించాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. ఐఎన్ఎస్ డేగా నుంచి కన్వెన్షన్ హాలు వరకు ఎలాంటి హోర్డింగులు, విద్యుత్ తీగలు, ఇతర అడ్డంకులు లేకుండా తొలగించాలని సూచించారు. ఏయూ కన్వెన్షన్ హాలు వద్ద సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటకాల్ నిబంధనలు పక్కాగా ఉండేలా చూసుకోవా లన్నారు. రాష్ట్రపతితో పాటు, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రానున్న క్రమంలో ప్రత్యేక గ్రీన్ రూమ్లు ఏర్పాటు చేయా లని సూచించారు. రోడ్డు మార్గంలో, ఏయూ కన్వెన్షన్ హాలు వద్ద పారిశుద్ధ్య పరమైన ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. నిపుణులతో కూడిన వైద్య బృందం, అత్యంత ఆధునిక వసతులు కలిగిన అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరా యం లేకుండా చూసుకోవాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యా లయం వీసీ టి.వి. కట్టిమణి, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# పిఎం సూర్యఘర్ పై దృష్టి సారించాలి..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 30 :** పిఎం సూర్యఘర్ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లతో యోగాంధ్ర, పిఎం సూర్యఘర్ , ప్రజల స్పందన (ప్రజల పర్సెప్షన్) తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున పిఎం సూర్యఘర్ చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని ఆయన చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో కనీసం పది వేల కనెక్షన్ లు ఏర్పాటు చేయుట లక్ష్యంగా చేసుకోవాలని ఆయన సూచించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 1266 మంది పథకం కింద నమోదు కాగా 228 కనెక్షన్ లు ఇవ్వడం జరిగిందని, వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. పిఎం సూర్యఘర్ మంచి ప్రయోజనకరమని ఆయన చెప్పారు.
యోగాంధ్ర కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. యోగ శిక్షకులకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేయడం, ప్రజలకు పోటీలు నిర్వహించడం పట్ల చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జూన్ 5వ తేదీన వనం మనం కార్యక్రమంను నిర్వహించాలని ఆయన అన్నారు. జిల్లాలో మొక్కలు నాటాలని, పర్యావరణంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలు పూర్తి చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కోడా చలపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర రాజు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహన రావు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.90 లక్షల జీవీఎంసీ అభివృద్ధి నిధులతో రోడ్లు, కాలువలకు శంకుస్థాపన







**ఎన్ఏడి, పెన్ పవర్, మే 30 :** జీవీఎంసీ 90వ వార్డ్ లో మౌలిక వసతులతో అభివృద్ధి పరవళ్లు తొక్కుతుంది.
90వ వార్డ్, సీతారామరాజునగర్, ఏపీఎస్ఈబి కాలనీ, సుసర్లకాలనీ వాసుల అభ్యర్ధన మేరకు కాలనీలో విచ్ఛిన్న మైన రోడ్లు మరియు కాలువలు సమస్యను పరిష్కరించాలని, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా స్పందించి, పశ్చిమ నియోకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, గణబాబు సూచన మేరకు కోటీ తొంబై లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, నేడు మేయర్ పీల శ్రీనివాసరావు, బొమ్మిడి రమణ కలిపి శంకుస్థాపన చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈ సమస్యను తీర్చుతున్నందుకు కాలనీవాసులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్, పబ్లిక్ వర్క్స్ విభాగం ఎస్ఈ, ఈఈ, డిఈ, ఏఈ వెంకట లక్ష్మి, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్, సీతారామరాజునగర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరాజు, వార్డ్ అధ్యక్షుడు అరుణ్, మాజీ కార్పొరేటర్ మళ్ల అప్పారావు, సోమేశ్, విశాఖపట్నం పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, సీనియర్ నాయకులు ఎలమంచిలి కిషోర్, పిల్లల మాణిక్యం, భరత్, విల్ల సత్యనారాయణ, రాము, తిరుపతి రాజు, అజయ్, కిరణ్, మున్నా, శ్రీను పట్నాయక్, జగదీష్, జగన్, సతీష్, బలిరెడ్డి నాగేశ్వరరావు, జ్యోతి, వెంకట లక్ష్మి, పెద్ద ఎత్తున కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# సుందరీకరణ పనులు మరమ్మతులు, లెవెలింగ్ పనులు వేగంగా చేపట్టాలి





- ట్రాఫిక్ అంతరాయం.పార్కింగ్ ఇబ్బందులు లేకుండా యోగా డే నిర్వహించాలి
- ప్రధాన వేదికతో పాటు, అదనపు వేదికల వారీగా సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్టణం, మే 30 :** జూన్ 21న విశాఖపట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే ప్రజలు ఆయా వేదిక వద్దకు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం, పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఆ రోజు కాళీమాత టెంపుల్ నుంచి భీమిలి వరకు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసే వేదికలతో పాటు, అనువైన ప్రాంతాల్లో మరొక 25 అదనపు వేదికలు ఏర్పాటు చేస్తున్నామని అక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ పక్కా ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. ఏ ప్రాంతం వారు ఏ కంపార్ట్మెంట్ చేరుకోవాలి.. ఏ వాహనం ఎక్కడికి చేరుకోవాలి అనే అంశాలపై అందరికీ అవగాహన ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధాన వేదికతో పాటు ఎంజీఎం గ్రౌండ్, వీఎంఆర్డీఏ పార్కు, అప్పుఘర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్, విశాఖ వ్యాలీ రోడ్డు, రుషికొండ, గీతం కళాశాల, సాయిప్రియ రిసార్టు, ప్రేమ సమాజం, రామానాయుడు స్టూడియో కింది భాగంలో, కాపులుప్పాడ, చేపలుప్పాడ, భీమిలి హౌసింగ్ బోర్డు లేఅవుట్లో, ఐఎన్ఎస్ కళింగ సమీపంలోని మైదానంలో యోగాసనాలు వేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లోని కార్యక్రమాలను ప్రధాన కార్యక్రమానికి అనుసంధానం చేస్తూ ప్రజలను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.సుందరీకరణ, మరమ్మతులు, లెవెలింగ్ పనులు వేగంగా చేపట్టాలి.కాళీమాత ఆలయం నుంచి భీమిలి డబుల్ రోడ్డు వరకు నిర్వహించే ప్రధాన వేదిక గూండా సుందరీకరణ పనులు, మరమ్మతులు చేపట్టాలని, విద్యుదీక రణ చేయాలని, రోడ్డు మధ్యలో ఇబ్బందికరంగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించాలని సంబంధి త అధికారులను ఆదేశించారు. రోడ్ల మధ్యలో ఉండే డివైడర్లకు, పక్కన ఉండే గోడలకు చిత్రాల తో కూడిన రంగులు వేయాలని సూచించారు. మత్స్యదర్శినికి రంగులు వేయాలని, ఆ పక్కనే పాడు పడిన భవంతిని గ్రీన్ మాటీతో కవర్ చేయాలని చెప్పారు. రోడ్లకు ఇరువైపులా ఉండే డ్రెయిన్లను శుభ్రపరచాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికా రులకు సూచించారు. పార్కింగ్ ప్రాంతాల్లో విద్యుదీకరణ, టాయిలెట్లు, తాగునీరు, హెల్ప్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిని హోర్డింగులు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పవర్ సప్లై, ఇంటర్ నెట్ సదుపాయం కల్పించేందుకు చర్య లు చేపట్టాలని పేర్కొన్నారు. పార్కింగ్ ప్రదేశా లను ముందుగానే చదును చేసుకోవాలని, మొక్కలు తొలగించాలని సూచించారు.

డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జాతరోత్సవానికి వాసుపల్లి రూ.20,000 విరాళం

- సంక్షేమ పథకాలపై కోత విధింపు సరికాదు
- అర్హులందరికీ మత్స్యకార భరోసా అందించాలి
- వాసుపల్లికి ఆహ్వాన పత్రిక అందజేసిన మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30. :**ఉత్తరాంధ్ర మత్స్యకారుల జాతరోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 20,000 విరాళం అందజేశారులి. ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ చింతపల్లి పోతురాజు (పులి), ఉపాధ్యక్షుడు కాసరపు వెంకటేశ్వరరావు (వాసు) వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిసి పండుగా ఆహ్వాన పత్రిక అందజేశారు. మత్స్యకారులంటే ప్రత్యేక మమకారం చూపించే వాసుపల్లి గణేష్ కుమార్ ఎప్పటిలానే సొంత నిధులతో 20వేల రూపా యలు నగదును వారికి అందజేశారు,ఈ సంద ర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన శనివారం 14వ తేదీ వరకు శ్రీ పోలమాంబ భూలోక మాత, కొత్తమాంబ అమ్మ వార్ల వార్షిక త్రైవార్షిక మహోత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తారన్నారు. తమ జాల రి కులం ఇక్కడి స్థానిక అమ్మవార్లను భక్తిశ్రద్ధ లతో ఆరాధిస్తూ ప్రత్యేక పూజలు చేస్తామన్నా రు. గంగపుత్రులుగా సముద్రంలో వేటకు వెళు తూ ప్రాణాలు పణంగా పెట్టే జీవనం సాగించే తమ బతుకులు అన్ని గాలిలో దీపం అన్నారు. అటువంటి మత్స్యకారులకు కూటమి ప్రభు త్వం అందించే మత్స్యకార భరోసాలో కూడా 50% మంది అర్హులకు ఇవ్వకుండా మొండి చేయి చూపిందన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులకు అందించిన భరోసా కానీ, కాలిన బోట్లకు కోట్ల రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఆదుకున్నారన్నారు. వందల కోట్లతో జెట్టి నిర్మాణాలు ఆధునీకరణకు అప్పటి వైసిపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. మత్స్యకారులంటే చిన్నచూపు చూసే చంద్రబాబు మత్స్య పారిశ్రామికల జీవితాలతో ఆట్లాడుకోవద్దని హెచ్చరించారు. వారి సమస్యలను డిమాండ్లను పరిష్కరించి, మత్స్యకార భరోసా అర్హులందరికీ అందజేయా లని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 16 వినతులు

జీవీఎంసీ ఛీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 30 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 16 వినతులు వచ్చాయ ని జీవీఎంసీ ఛీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభా కారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఛీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న %ూ+=ూ% కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నం దున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళి కా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఛీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శు క్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసి కి సం బంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 01, 3వ జోన్ కు 01, 4వ జోన్ కు 02, 5వ జోన్ కు 09, 7వ జోన్ కు 02 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు ప ట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదు లు,అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదు చేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తుల ను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

# విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు



- పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు
- సమస్యల పరిష్కారంకు ప్రత్యేకంగా "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించిన
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విశాఖపట్నం, మే 30 :**విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మే 30న జిల్లా పోలీసు కార్యాలయంలో "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహిం చి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీ సు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పి స్తానన్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించు టలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమ స్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలిం చిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూ లంగా స్పందించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేం దుకు త్వరితగతిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# కిశోర బాలికలకు అవగాహన.




**దుంబ్రిగుడ, పెన్ పవర్,మే 30:-** స్థానిక ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో కిశోర బాలికలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నీలిమ మాట్లాడుతూ వయసులో ఉన్న బాలికల కోసం వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరాలలో బాల్యవివాహాల నివారణ, కౌమారదశ గర్భధారణ నివారణ, పాఠశాలల్లోవెళు ్ళట, కాలేజీ నైపుణ్య అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శాఖ అధికారులకు స్థాన చలనం ఉండదా?

- దశాబ్ద కాలాల పాటు ఒకే చోట విధులు నిర్వహణ.

**దుంబ్రిగూడ, పెన్ పవర్, మే 30:-**వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడుంటే ఏంటి ఏ చివర్లో ఉన్న మనకు అందేది పుష్కలంగా అందుతుంది అన్న చందంగా స్థానిక అల్లూరి జిల్లా హౌసింగ్ శాఖ పరిస్థితి ఈ విధంగా హౌసింగ్ శాఖ జిల్లా ఉన్నత స్థాయి అధికారులు అండదండలతో పది పదిహేనేళ్లు గడుస్తున్న బదిలీ కాకుండా ఒకే చోట కొంతమంది అధికారులు విధులు దర్జాగా నిర్వర్తించుకోవడమే ఎందుకు ఉదాహరణ.అల్లూరి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులకు స్థానచలనం కలగడం లేదు. పది పదిహేనేళ్లు గడుస్తున్న బదిలీలు కాకుండా ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారుల అండదండలతో ఒకే చోట పాతుకుపోయి విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీసం ఐదేళ్లు నుంచి ఎనిమిదేళ్లు వరకు ఒకచోట విధులు చేపడితే ఆ తర్వాత తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంటుంది. ఒకవేళ వారు బదిలీ కావడానికి దరఖాస్తు పెట్టుకోకపోయినా నేరుగా ఉన్నతాధికారులు వారిని బదిలీ చేయాల్సిన అవకాశం ఉంది. కానీ ఎక్కడి జిల్లాలోని గృహ నిర్మాణ శాఖలో పది పదిహేనేళ్లు గడుస్తున్న బదిలీ కాకుండా ఒకేచోట విధులు గమనార్థం. జిల్లా ఉన్నత స్థాయి అధికారుల అండదండలు ఉంటే మనకు నచ్చిన మండలంలో డివిజన్ లో ఎన్నేళ్లు గడిచిన ఒకే చోట పని చేసుకోవచ్చున్నట్లుగా గృహ నిర్మాణ శాఖ పరిస్థితి ఉంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ జి మాడుగుల,అరకు డిఇఇ తో పాటు కొన్ని మండలాల్లో హౌసింగ్ ఏఇఇలు ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన సిబ్బందికి బదిలీలు జరుగుతున్న సమయంలో వేరే చోట బదిలీలు చేస్తున్నారు. కానీ కొంతమందికి మాత్రం బదిలీలు చేయకుండా ఒకేచోట ఉంచుతున్నట్లు హౌసింగ్ శాఖ సిబ్బందిలో చర్చ జరుగుతుంది. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు చెప్పే విధంగా నడుచుకుంటూ వారికి ఊడిగం చేసే డిఈఈలు, ఏఈఈలను బదిలీలు చేయకుండా ఒకే చోట పెంచుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ శాఖల్లో బదిలీలు ప్రక్రియ జరుగుతుండడంతో ఈసారైనా ఒకే చోట పది పదిహేనేళ్లు ఉంటూ పాతుకుపోయిన హౌసింగ్ అధికారులకు స్థాన చలనం కల్పిస్తారా! లేక ఈసారి కూడా వారికి వంత పాడుతూ అదే స్థానంలో కొనసాగిస్తారా! అనే చర్చ జరుగుతుంది. ఏళ్లు తరబడి ఒకే చోట విధులు నిర్వహించడం వల్ల శాఖ అధికారులు స్థానికులతో పరిచయాలు దగ్గర చేసుకుని వారికి నచ్చిన విధంగా విధులు చేసుకొనే అవకాశం ఉంది. వారు ఎటువంటి అక్రమాలకు పాల్పడిన స్థానిక నాయకులతో కుమ్మక్కై మేనేజ్ చేసే అవకాశం ఉంటుంది. దీంతోపాటు అక్రమాలకు కూడా పాల్పడే అవకాశం కూడా ఉండే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి జరిగే బదిలీల్లో పది పదిహేనేళ్లు ఒకే చోట పాతుకుపోయిన అధికారులను వేరే మండలాల్లో, డివిజన్ లో బదిలీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఆ శాఖ సిబ్బందిలో చర్చ నడుస్తుంది.

# పిఎం సూర్యఘర్ పై దృష్టి సారించాలి..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 30 :**

పిఎం సూర్యఘర్ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ లతో యోగాంధ్ర, పిఎం సూర్యఘర్ , ప్రజల స్పందన (ప్రజల పర్సెప్షన్) తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో పెద్ద ఎత్తున పిఎం సూర్యఘర్ చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని ఆయన చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో కనీసం పది వేల కనెక్షన్ లు ఏర్పాటు చేయుట లక్ష్యంగా చేసుకోవాలని ఆయన సూచించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 1266 మంది పథకం కింద నమోదు కాగా 228 కనెక్షన్ లు ఇవ్వడం జరిగిందని, వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. పిఎం సూర్యఘర్ మంచి ప్రయోజనకరమని ఆయన చెప్పారు.

యోగాంధ్ర కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. యోగ శిక్షకులకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి




చేయడం, ప్రజలకు పోటీలు నిర్వహించడం పట్ల చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జూన్ 5వ తేదీన వనం మనం కార్యక్రమంను నిర్వహించాలని ఆయన అన్నారు. జిల్లాలో మొక్కలు నాటాలని, పర్యావరణంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాలు పూర్తి



చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కోడా చలపతిరావు,

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు



డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర రాజు, ఆర్ బి ఎస్ కె ప్రాజెక్టు అధికారి డా టి జగన్మోహన రావు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ చిట్టిరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారి గిరి ప్రదక్షణ విజయవంతం చేద్దాం





- జూలై 9వ తేదీన స్వామివారి గిరి ప్రదక్షణ
- ఈవో వేంద్ర త్రినాధరావు ఆద్వర్యములో ఆలయ అధికారులతో సమావేశం
- లక్షలాది భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని కొండ చుట్టూ భారీగా ఏర్పాట్లు

**సింహాచలం, పెన్ పవర్, మే 30 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జూలై 9వ తేదీన జరిగే గిరిప్రదక్షిణ విజయవంతం చేయాలని ఈవో వేంద్ర త్రినాధరావు పిలుపునిచ్చారు. స్వామివారి సింహగిరి ప్రదక్షణకు లక్షలాది మంది భక్తుల తరలి వచ్చే అవకాశం ఉన్నందున. . ఈ నేపథ్యంలోనే భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలకు సంబంధించి శుక్రవారం ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్, ప్రధాన ఆర్చక సీతారామాచార్యులు, ఆలయం అధికారులతో కొండపైన ఆనంద నిలయంలో ఈఓ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు గిరిప్రదక్షిణకు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాల్సిన ఉందన్నారు. సింహ గిరిప్రదక్షిణ 32 కిలోమీటర్ల పొడవునా కాలినడకన నగరమంతాజరగనున్నందున సంబంధిత అన్ని విభాగాలు ఈ ఉత్సవములో భాగస్వాములు చేసే విధంగా లెటర్స్ వ్రాయాలని తెలియజేశారు. ప్రధానంగా జీవీఎంసీ, పోలీస్, వైద్య విభాగంతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరూ తమ వంతు చేయూతను అందుచే విధముగా చర్యలు తీసుకోవాలని ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు కు తెలియు చేశారు. సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం కొండ చుట్టూ స్టాల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈవో తెలిపారు. వీటితో పాటు వివిధ ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేందుకు పారిశుద్ధ్యానికి సంబంధించి జీవీఎంసీ సహకారం తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ దీపాలు, మంచినీటి సదుపాయంకు సంబంధించి కూడా సంబంధిత జివిఎంసి అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు. భక్తులకు కల్పించాల్సిన మెరుగైన ఏర్పాట్లకు సంబంధించి వివిధ డిపార్ట్మెంట్ల వారిచే ప్రత్యేక సమన్వయ సమావేశం జరుగుతుందని ఈఓ తెలిపారు. ఈ సమావేశంలో కొండ దిగువన తొలి పావంచ నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఉత్సవం పాతఅడవివరం, ముడసర్లోవ, హనుమంతవాక, జోడుగుల్ల పాలెం ప్రాంతాల మీదుగా సింహాచలం చేరుకుంటుందని తెలియజేశారు. గిరిప్రదక్షిణ ఏర్పాట్లుకు సంబంధించిన వివరాలను పోలీస్ విభాగానికి చెందిన క్రైమ్, ట్రాఫిక్ ఎసిపిలు కంచరపాలెం, గోపాలపట్నం సిఐలు ఇతర ఉన్నతాధికారులు, ఇతర విభాగాల అధికారులతో త్వరలోనే సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు డిఈఓ,ఎస్. రాధా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి సహాయ కార్య నిర్వహణ అధికారులు రమణమూర్తి. ఆనంద్ కుమార్ . పిల్లా శ్రీనివాసరావు పంతం శ్రీనివాసరావు పర్యవేక్షణాధికారులు కంచి మూర్తి రాజ్యలక్ష్మి సునీల్ కుమార్, సివివి .పద్మనాభ రాజు త్రిమూర్తులు, ఏ ఈ తాతాజీ. బంగారు రాజు ,రవిరాజు లోకేష్ తిరుపతి, పిఆర్ఓ. నాయుడు సిబ్బంది హాజరయ్యారు.

# కొండ చివర గ్రామాల్లో వైద్య శిబిరం - చేటరాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మే 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఆర్వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. సౌమ్య నేతృత్వంలో, వైద్య సిబ్బంది పీఓ ఆదేశాల మేరకు, 30.05.2025 న హిల్టాప్ గ్రామాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది.ఈ ఆరోగ్య కార్యక్రమంలో ?భాగంగా, చేటరాయి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించబడింది. ఇందులో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సలహాలు, చికిత్సలు, మరియు మందులు అందించటం జరిగింది. గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, అవసరమైన మందులు మరియు ఆరోగ్య పరిరక్షణ సూచనలు అందించడంలో వైద్య బృందం కీలక పాత్ర పోషించింది.ఈ శిబిరం ద్వారా పలు ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు.ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ మరియు వైద్యశాఖ యొక్క నిబద్ధతకు ఇది నిదర్శనంగా నిలిచింది.

# నేడు అత్యంత వైభవంగా పునర్వసు హెూమం





**సింహాచలం, పెన్ పవర్, మే 30 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం సింహగిరి పై గల గంగధార సమీపంలో గల ఉప ఆలయం రామాలయంలో శ్రీరాముని జన్మ నక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని శ్రీరామ షడక్షరి మరియు సంక్షిప్త రామాయణం పారాయణం అత్యంత వైభవంగా జరిపించారు. ప్రతి నెల శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని శ్రీ స్వామివారి ఉపాయాలయమైన రామాలయం నందు పునర్వసు హెూమం అత్యంత వైభముగా జరిపించబడును. హెూమం సందర్భంగా శ్రీరాముని సంక్షిప్త రామాయణం పారాయణం శ్రీరాముని షడక్షరి పారాయణం స్వామివారి ఆలయ వేద పండితులు మరియు అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు కావున భక్తులందరూ ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తిని ఒకసారి ఆయన గుణగణాలను బాలరాముని స్మరించుకుంటూ శ్రీ సంక్షిప్త రామాయణం మరియు శ్రీరాముని షడక్షరి పారాయణం కార్యక్రమంలో ఉద్యోగులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, మే 30 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# 79 కేజీల గంజాయి తో వ్యక్తి అరెస్టు.

కొయ్యూరుఎస్ ఐ "కిషోర్ వర్మ."

**కొయ్యూరు, పెన్ పవర్ మే30:** మండల శివారు లో కారులో గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఒక వ్యక్తినీ అరెస్టు చేసి ఆతని నుంచి 79.47 కేజీల గంజాయని స్వాధీనం చేసుకున్నట్లుకొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు.ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు కొయ్యూరు మండలంలోని మునకలపాడు శివారు నుంచి శుక్రవారం సాయింత్రం వేళలో గంజాయి అక్రమంగా తరలిస్తారనీ సమాచారం ఉందని ఎస్ ఐ తెలిపారు. దీంతో ఆయా ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా అన్నమయ్య జిల్లా, పెద్దపాలెం గ్రామానికి చెందిన చినమేకల శ్రీనివాసులు ఒరిస్సా నుండీ కారులో బెంగుళూరు కు గంజాయి తరలిస్తూ పట్టుబడినట్టు ఎస్ ఐ తెలిపారు. దీంతో ముద్దయి నీ అరెస్టు చేసి కారు, గంజాయి నీ స్వాధీన పరచుకున్నట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 3,97,350 రూపాయిలు ఉంటుందన్నారు. అతని పై కేసు నమోదు చేసి ముద్దాయిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.



# చింతపల్లి జికేవి మండలాల్లో విద్యుత్తు మరమ్మతులు అంతరాయం

**చింతపల్లి పెన్ పవర్ మే 30:-** చింతపల్లి మరియు జీకే విధి మండల పరిధిలో అన్ని గ్రామాలకు ఈరోజు శనివారం 31తేది నాడు విద్యుత్తు లైన్లు మరమ్మతులు జరుగుతున్నాయి కాబట్టి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం రెండు గంటల వరకు కరెంట్ ఆపడం జరుగుతుంది ఎల్ చిన్నబాబు పాత్రుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు కాబట్టి చింతపల్లి మరియు జీకేవి మండల పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలు విద్యుత్తు శాఖ తో సహరించవలసిందిగా కోరడం జరిగింది

# ఆక్రమణలు తొలగింపు రంగం సిద్ధం.

- హనుమాన్ జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల వరకు
- చింతపల్లి 65 మందికి నోటీసులు జారీ





**చింతపల్లి,పెన్ పవర్ మే30:-** చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించేందుకు రెవెన్యూ అధికారులు రంగం సిద్ధం చేశారు. చింతపల్లి మండలం లో తొలివిడతగా ఆర్అండ్ బి స్థలాలను ఆక్రమించుకున్న వ్యక్తులు 65 మంది గా గుర్తించారు. ప్రస్తుతం పది మందికి నోటీసులు జారీ చేశారు. శుక్రవారం అక్రమ కట్టడాలు తొలగింపు కి సర్వే నిర్వహించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని, లేదంటే రెవెన్యూ అధికారులు తొలగిస్తారని నోటీసుల్లో పేర్కొన్నారు. మండల కేంద్రం లోని హనుమాన్ జంక్షన్ నుంచి డిగ్రీ కళాశాల వరకు ప్రధాన రహదారికి ఆనుకుని ఇరువైలా స్థానికులు దుకాణాల ను నిర్మించుకున్నారు. ఏన్నో ఏళ్లగా ప్రజలు దుకాణాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగి స్తున్నారు. అయితే హనుమాన్ జంక్షన్ నుంచి డిగ్రీ కళాశాల వరకు రహదారికి ఇరువైపులానున్న స్థలాలు ప్రభుత్వా నికి చెందినవని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. తాజాగా హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లాలోని ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న అక్రమ కట్టడాలను తొలగించాలని రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. దీంతో రెవెన్యూ అధికారులు చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలములో నిర్మించుకున్న కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించాలని నోటీసులు ఇస్తున్నారు. అలాగే గతంలో నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించిన వ్యక్తుల కట్టడాలను కూల్చివేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు మూడేళ్ల క్రితం రోడ్లు భవనాల కార్యాలయం ఎదురుగా రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన దుకాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. దీంతో స్థానికుల నుంచి వ్యతిరేకత వచ్చింది. దీంతో రెవెన్యూ అధికారులు వెనక్కి తగ్గారు. అయితే ప్రస్తుతం హైకోర్టు ఉత్తర్వులను కచ్చితం గా అమలు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి రావడంతో రెవెన్యూ అధికారులు ఆక్రమణలను దూకుడుగా ముందడుగు వేస్తున్నారు. అయితే రహదారికి ఇరువైపులా నిర్మించుకున్న దుకాణాలను తొలగిస్తే జీవనోపాధి కోల్పోతామని సానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లంబసింగి సచివాలయం కి విద్యుత్తు లేక చీకటి రోజులు

ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం



**చింతపల్లి పెన్ పవర్ మే 30:-** చింతపల్లిమండలం లంబసింగి గ్రామ సచివాలయం విద్యుత్ లేకఅంధకారంలోమునిగిపోయింది. పలు ప్రభుత్వ సేవల కోసం వచ్చిన ప్రజలు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యవసర పనులతో వచ్చిన వృద్ధులు, కూలీ పనులు వదిలి వచ్చిన గ్రామస్తులు నిరాశతో వెనుదిరగాల్సివచ్చింది.విద్యుత్ సరఫరాలేకపోవడంతో జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ప్రభుత్వ పథకాల దరఖాస్తులు, ఇతర అవసరమైన సేవలు పూర్తిగా స్థంభించిపోయాయి. ఈ పరిస్థితిపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిన్ని రాజబాబు, గ్రామ ప్రజలను వెంటబెట్టుకొని సచివాలయానికి చేరుకున్నారు. అధికారులను నిలదీసిన ఆయన, "ప్రభుత్వ కార్యాలయంలో కనీసం %ఖ%కరెంటు లేకపోవడం సిగ్గు చేటు. ప్రజలు తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం," అని మండిపడ్డారు. తక్షణమే సచివాలయంలో విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా ఇన్వర్టర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతాం," అని హెచ్చరించారు. లంబసింగి ప్రజలు ఈ సమస్యపై అధికారుల స్పందన కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ శాఖల సేవల్లో నిర్లక్ష్యానికి ఈ సంఘటన మరోసారి కళ్లు తెరిపించేలా చేస్తోంది.